మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 27 సెప్టెంబరు 2024 పేజీలు 8

# లక్ష మంది రైతులతో ఉదండాపూర్‌కు కదలివస్తా..

- బీఆర్ఎస్ నేతలు పనులు ఎలా అడ్డుకుంటారో చూస్తా
- కుట్రలు మానుకోకపోతే బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్తా
- హెచ్చరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ (మిడ్జిల్):** తన హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న కారణంగా బీఆర్ఎస్ నేతలు పాలమూరు ప్రాజుక్టులో భాగమైన ఉదండా పూర్ రిజర్వాయర్ పనులు జరగకుండా అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు తమ కుటిల ప్రయత్నాలను మానుకోకపోతే లక్ష మంది రైతులతో కలిసివచ్చి బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలంలో గురువారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూలను పంపిణీ చేసిన సందర్భంగా కంచన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపర్చిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులను ముందుగా కర్వెన వరకు పూర్తి చేసి, ఆ తర్వాత రెండేళ్లకు ఉదండాపూర్ పనులు చేపట్టాలని ఆలోచిస్తున్న తరుణంలో ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితేనే తన జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్, రాజాపూర్, నవాబ్‌పేట మండలాలతో పాటుగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని లక్ష్మీదేవి పల్లి వరకూ 9 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని, అందుకే ఉదండాపూర్ పనులను వెంటనే మొదలుపెట్టాలని తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరానని చెప్పారు. తాను కోరిన ప్రకారంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదండాపూర్ నిర్వాసితులకు తొలి విడతగా రూ.45 కోట్లు విడుదల చేయడంతో ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల్లో కదలిక వచ్చిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రాజెక్టు పనులను సమీక్షించడంతో పాటుగా నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులను కూడా విడుతల వారీగి విడుదల చేస్తామని మంత్రులు హామీ ఇవ్వడం జరిగిందని ప్రస్తావించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నాయకులందరూ ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలంటూ తనకు బాసటగా నిలబడ్డారని తెలిపారు. అయితే తన హయాంలో ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితే తనకు, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని, ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పట్టించుకోరనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించి, వారికి మాయమాటలు చెప్పి రెచ్చగొట్టి రిజర్వాయర్ పనులను అడ్డుకొనేందకు ప్రయత్నిస్తున్నారని అనిరుధ్ ఆరోపించారు. ఈ ప్రయత్నాలను బీఆర్ఎస్ నేతలు మానుకోకపోతే తాము చూస్తూ ఊరుకొనేది లేదని ఆయన హెచ్చరించారు. పాలమూరు ప్రాజుక్టుకు గుండె వంటి ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితేనే బాలానగర్, రాజాపూర్, నవాబుపేట మండలాలతో పాటుగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని లక్ష్మీదేవి పల్లి వరకూ ఉన్న మండలాలు గ్రామాలకు తాగు, సాగు నీళ్లు అందుతాయని గుర్తు చేసారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను అడ్డుకొనే ప్రయత్నాలను బీఆర్ఎస్ నేతలు మానుకోకపోతే జడ్చర్ల నియోజకవర్గంలోని మండలాలతో పాటుగా లక్ష్మీదేవి పల్లి వరకూ ఉన్న గ్రామాల నుంచి లక్ష మంది రైతులను ఉదండాపూర్ రిజర్వాయర్ వద్దకు తీసుకొచ్చి బీఆర్ఎస్ నేతలు రిజర్వాయర్ పనులను ఎలా ఆపుతారో చూస్తానని పేర్కొన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను అడ్డుకొనే ప్రయత్నాలను బీఆర్ఎస్ నేతలు

# స్పెషల్ సమ్మరీ రివిజన్ పై సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్పెషల్ సమ్మరీ రివిజన్, ఆదాయ,కుల ధ్రువపత్రాలు జారీ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, లోకల్ ప్రజావాణి అంశాలపై గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రెవిన్యూ అదనపు అశోక్ కుమార్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే ఎంతవరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరు నాటికి వంద శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఓటరు నమోదు కు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలను నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసిడ్యూర్ ఫాలో అయిన తరవాత తొలగించాలని తెలిపారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని చెప్పారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ మూడో వారానికి ముందే పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇక పదవ తరగతి విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జారీ చేసే విషయంలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. వీటితో పాటు లోకల్ ప్రజావాణి, సీఎం రేవంత్ రెడ్డి ( హైదరాబాద్) ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణి దరఖాస్తులలో ఎక్కువగా కోస్గి, మక్తల్ మండలాలకు సంబంధించి ఉన్నాయని, వెంటనే వాటిని క్లియర్ చేయాలన్నారు. లోకల్ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ఈ రెండు మూడు రోజులలో క్లియర్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దారులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకం లక్ష్యసాధన వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహిళా శక్తి పథకం లక్ష్యాల సాధనకు కార్యాచరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు మహిళా శక్తీ పనుల పురోగతి పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం క్రింద జిల్లాలోని అన్ని మండలాల్లో యూనిట్లు ప్రయోజనకరంగా, కొత్త ఆలోచనలతో, దీర్ఘకాలం ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్‌ప్రైజెస్, స్కూల్ యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, బ్యాక్‌యార్డ్ ఫౌల్ట్రీ, ఫౌల్ట్రీ మదర్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్ పార్లర్లు వంటి విభాగాల్లో నెలవారీగా యూనిట్ల గుర్తింపు, స్థాపన, టార్గెట్లను సాధించేందుకు మండలాల వారీగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని యూనిట్లు గుర్తించబడ్డాయి, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ పూర్తి చేసారు, ఇంకా ఏ యూనిట్లు పూర్తికావలసి ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ యూనిట్ల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్‌ప్రైజెస్ చాలా తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని ఆదేశించారు. అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లను ప్రతి మండలంలో రెండు ఎంబ్రాయిడరీ యూనిట్లు, బటన్ స్విచ్చింగ్ యూనిట్లు, కట్టింగ్ మెషిన్ యూనిట్లను గుర్తించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లను కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు లక్ష్యాలను అప్పగించి, వారి పనిని పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో బ్యాంక్ లింకేజ్ మెరుగుపరచాలని, బ్యాక్‌యార్డ్ ఫౌల్ట్రీను మండలాల వారీగా గుర్తించి వీటిని త్వరగా గ్రౌండింగ్ చేయాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ఈ యూనిట్లను అమలు చేయాలని ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మదర్ యూనిట్లు, ఫిష్ యూనిట్లు మొదలైనవి కూడా త్వరగా గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకర్లు లబ్ధిదారులకు సంబంధించిన డాక్యుమెంటేషన్, దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ అన్ని దరఖాస్తులను పరిశీలించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. మండలాల వారీగా అన్ని యూనిట్లు ఆన్‌లైన్‌లో ఎప్పటికపుడు అప్‌డేట్ చేయాలని, ఏదైనా కొత్త ఇన్నోవేటివ్ యూనిట్లు ఉంటే, వాటిని గుర్తించి ప్రోత్సహించేందుకు అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లు చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రగతిలో చురుకుగా పాల్గొని, యూనిట్ల స్థాపన మరియు గ్రౌండింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మరియు డి ఆర్ డి ఓ నర్సింగ రావు, ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి, జిల్లా పశు సంవర్థక శాఖ అదికారి వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్య శాఖ అధికారి షకీలా భాను, అడిషనల్ డిఆర్డిఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్ ,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు రామ్మూర్తి, ఏపీఎం లు, డిపిఎం లు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంపుహౌస్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ పంపు హౌస్‌ను పరిశీలిస్తున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి
- వెంకటాద్రి రిజర్వాయర్ పంప్ హౌస్‌లో తేలిన మోటర్లను పరిశీలించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నాగర్కర్నూల్ నియోజకవర్గం వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ పంప్ హౌస్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు చేరి మోటర్లు మునిగిపోయాయి. చాలా రోజులపాటు నీటిలో బురదలో మోటర్లు ఉండటం వల్ల అవి పాడవుతాయని పనిలో నాణ్యత తగ్గుతుందని సర్వత్రా ఆందోళన

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శుక్రవారం
27 సెప్టెంబరు 2024

## ఉదండాపూర్‌కు కదలివస్తా..

(మొదటిపేజీ తరువాయి)

ఇకనైనా మానుకోకపోతే వారి బుద్ధి చెబుతానని హెచ్చరించారు. ప్రజలు కూడా ఈ విషయాలను గమనించాలని తమను రెచ్చగొట్టే బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్పాలని అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. బైరంపల్లి, కంచన్ పల్లి, వస్పుల, వెలుగొమ్ముల, కొత్తపల్లి, లింబ్యా తండా, చిల్వేర్ తదితర గ్రామాల్లో షూ పంపిణీని నిర్వహించారు. ఎమ్మార్వో యువి రాజు, ఎంపీడీఓ గీతాంజలి, ఎంఇఓ సుధాకర్ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల్ రెడ్డి, రబ్బానీ, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, సాయిలు, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు గౌస్, నర్సింహా, రాజారెడ్డి, విజయ్, మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, బాబ, విజయాజి, రవీందర్ రెడ్డి, శ్రీధర్, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పంపుహౌస్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం అయింది. నీటిని తోడు వేసేందుకు చాలా రోజులు పట్టనున్నట్లు కూడా వార్తలు నిలబడ్డాయి ఈ క్రమంలో అధికారులు నీటిని తోడి వేసేందుకు త్వరిత గతిన చర్యలు చేపట్టడంతో బుధవారం సాయంత్రం మోటర్లు నీటి నుండి బయటపడ్డాయి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి గురువారం ఉదయం ఈ పంప్ హౌస్ ను పరిశీలించారు. నిపుణులు వచ్చి మోటార్లను పరిశీలించనున్నారని త్వరలోనే డ్రైవర్ నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వెల్లడించారు.

## ఉరి వేసుకుని ఉద్యోగి ఆత్మహత్య



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కెఎల్ఐ క్యాంప్ లోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్- 1 కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్ గురువారం తన కార్యాలయంలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధ తాళలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సహచరులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు పిల్లలు ఉన్నారు.

## మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల విద్యా అధికారిగా మండలంలోని తిరుమలాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో మచ్చేందర్ కమక్షంలో విద్యా అధికారిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ ను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి సుధాకర్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తనకు మరింత బాధ్యత పెరిగిందని.. విద్య పట్ల విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఉమెన్ పిసి-3597 జయమ్మని సన్మానించిన ఎస్పీ డి.జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** రిసెప్షన్ వర్టికల్ విభాగం లో రాష్ట్ర స్థాయిలో 1 టౌన్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానం ప్రశంసా పత్రాన్ని తెలంగా రాష్ట్ర డీ జీ పీ చేతులమీదుగా అందుకున్న 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఉమెన్ పిసి-3597 జయమ్మను గురువారం ఎస్పీ శ్రీమతి డి జానకి పోలీసు ప్రధాన కార్యాలయనికి పిలిచి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జయమ్మను ఆదర్శంగా తీసుకుని అన్ని వర్టికల్ నందు జిల్లా పేరును ప్రథమ స్థానంలో నిలపాలని చెప్పారు.కార్యక్రమంలో 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఇన్స్పెక్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులకు గురువారం వీపనగండ్ల పిఎచ్ సి దగ్గర ప్రత్యేక వైద్య శిబిరన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేశారు. శిబిరన్ని తహసీల్దార్ వరలక్ష్మి. వీపనగండ్ల. చిన్నంబావి ఎంపిడిఓ రమణరావు. శ్రీనివాసరావు సందర్శించి గ్రామ పంచాయతీ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాలలో పారిశుధ్య చర్యల పనులు సజావుగా సాగుతాయని అన్నారు. మొత్తం 81మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసినట్లు పిఎచ్ సి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలోఆయుష్ డాక్టర్ కరుణశ్రీ. ఏల్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీ - జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రతి ఇంటింటా బిజెపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడు హాజరై మాట్లాడారు. పట్టణ కేంద్రంలో 243-47 బూతుల్లో సభ్యత్వాలను నిర్వహించారు. బిజెపి సభ్యత్వాలను వేగవంతంగా చేయాలని జిల్లాలోనే మరికల్ మండలం మొదటి స్థానం నిలవాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి . మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ వేణుగోపాల్ .పోలమోని రమేష్. శెట్టి మహేష్. చెన్నయ్య. వైడీ గుప్తా. రాజేష్. వెంకటేష్.నిఖిల్నరేష్ మహేష్ సురేష్ వినయ్ .స్వామి. రాఘవేంద్ర. తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థకు సింగరేణి భాగస్వామ్యం వద్దు విద్యుత్ ఉద్యోగుల నిరసన



**పాలమూరు మేజర్ న్యూస్ :** రామగుండంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థ ద్వారా నిర్వహించబడిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సింగరేణి సంస్థ భాగస్వామ్యం వద్దని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సింగరేణి సంస్థ నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యుత్ శాఖ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ సర్కిల్ కార్యాలయం ఎదురుగా గురువారం నిరసన తెలిపారు. జేఏసీ నాయకులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

## వత్తుగుండ్ల బాపాన్‌పల్లి శివారులో చిరుత సంచారం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల బాపన్ పల్లి గ్రామాల ప్రజలు గత నెల రోజులుగా చిరుత పులి భయంతో కంటిమీద కునుకు లేకుండ తీవ్ర భయ భ్రాంతులకు గురౌతున్నారు భాపన్ పల్లి వత్తు గుండ్ల గ్రామాల సమీపంలో ఉన్న అడవులలో చిరుత సంచరిస్తూ మేకలను కుక్కలను తింటుంది దీనితో రైతులు పొలాలకి వెళ్ళాలంటే భయ పడుతున్నారు గురువారం పట్టపగలే గ్రామానికి చెందిన గొల్ల పెదిరిపడ్ పెద్ద కనుకప్ప పొలంలో మేకలు మెపుతుండగా చిరుత మేకపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చిందని రైతు తెలిపాడు దీనితో ఇరు గ్రామాల ప్రజలు భయ పడుతున్నారు ఈ విషయమై పారెస్ట్ అధికారులు స్పందించి పులిని పట్టుకోవాలనీఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

### - తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఈనెల 28న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే బీసీ మమాదర్నా కర ప త్రాలను బీసీసంఘం నాయకులు విడుదల చేశారు. బీసీలు రాజ్యాధికారం, హక్కుల కోసం బీసీలంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్ మాట్లాడారు. కల్వకుర్తి పట్టణంలో జరిగే బీసీ మహాసభ ధర్నాకు ఈప్రాంతం నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరంగౌడ్, సీపీఐ జిల్లా నాయకుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ చండీశ్వర్ గౌడ్, కీసర మల్లేష్, పగడాలనందం, సత్యంగౌడ్, గుండె శివగౌడ్, మహేష్ గౌడ్, సలీం, శంకర్, రామస్వామి, పగడాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## యంఈఓను సన్మానించిన బీసీ ఐక్యవేదిక నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతన యంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ గౌడ్ ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు గౌడ్, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి రంగప్ప యాదవ్ ఆధ్వర్యంలో యంఈఓ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామాంజనేయులు గౌడ్, రంగప్ప మాట్లాడుతూ... మక్తల్ ప్రాంతా విద్యారంగానికి తన సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు విద్య వాలంటీర్లను నియమించి విద్యా రంగ అభివృద్ధికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్, మక్తల్ నియోజకవర్గ నాయకులు రవికుమార్, గంప కథలప్ప యాదవ్, తిరుమలేష్, చంద్రశేఖర్ గౌడ్, కథలప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



**వంగూరు మేజర్ న్యూస్ :** నాటు సారా కాస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి డివిజన్ ఎక్సైజ్ పోలీసులు మహబూబ్ నగర్ డివి జన్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు ఉమ్మడిగా మండల పరిధిలోని కిష్టం పల్లి తాండ జరుపుల తాండా కొండారెడ్డిపల్లి గ్రామాల లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనఖీలో భాగంగా 16 లీటర్ల నాటుసారా 100 కిలో గ్రాముల నవ సాగరం 10 కిలో గ్రాముల పటికి 400 లీటర్ల నల్ల బెల్లం పానకాన్ని గుర్తించి స్వాధీన స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. నాటు సారా కాస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వెంక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి సిబ్బంది తాజుద్దీన్ రఘు పరశురాం కృష్ణ వేణి పాల్గొన్నారు.

## 29న చిలుకూరు బాలాజీ శతకం అవిష్కరణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 29 న తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ డైట్ కళాశాల విశ్రాంత ఉపన్యాసకులు, ప్రముఖ కవి డాక్టర్ గౌట్టుముక్కుల నరసింహాశర్మ రచించిన 'చిలుకూరు బాలాజీ శతకం' అవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని భారత్ స్కాట్స్, గైడ్స్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ కవి డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరగనున్న కార్యక్రమం ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప, గ్రంథ ఆవిష్కర్తగా ప్రముఖ అధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ కాకునూరి సూర్య నారాయణమూర్తి, అతిథులుగా డాక్టర్ వెల్దండ సత్యనారాయణరావు, డాక్టర్ నలవోలు నరసింహారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు కవి సమ్మేళనం ఉంటుందని సాహితీవేత్తలు పాల్గొనాలని కోరారు.

## ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం రెండు లక్షలు విరాళం : జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ సంఘం భవనానికి 2 లక్షల రూపాయలు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు గురువారం ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు జమ్ముల మాణిక్యం మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం భవనం కోసం రెండు లక్షల రూపాయలు అందజేసిన వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిలికేశ్వర శ్రీను, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోల శ్రీను, కావలి సత్తయ్య,మాజీ సర్పంచ్ సత్తయ్య, రాగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని నాగపూర్, కొంకలపల్లి గ్రామలలో గురువారం రేవల్లి మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రేవల్లి మండల సభ్యత్వాల ఇంచార్జ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కు ఆయా గ్రామాల స్పందన చాలా బాగుంది అని అయన అన్నారు. జిల్లా ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, ఆయా గ్రామల పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## బీసీ మహాధర్నా పోస్టర్ విడుదల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం బీసీ మహాధర్నా పోస్టర్‌ను బీసీ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈనెల 28న పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తలపెట్టిన బిసి సమగ్ర కులగనన, స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఎముక జంగయ్య, సింగం విజయ్ గౌడ్, పెద్దయ్య యాదవ్, గంగాధర్, దారమోని గణేష్, బన్నె శ్రీధర్, చిత్తాపురం అనిల్, గిరి నాయక్, భీమయ్య గౌడ్, శేఖర్ గౌడ్, రవి యాదవ్, రాజు ,శంకర్ తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణించిన గిరిజన బాలుర వసతి గృహం విద్యార్థులు

### - ఎస్టి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలస్వామి



**లింగాల, మేజర్ న్యూస్:** గిరిజ న శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో లింగాల గిరిజన బాలుర వసతిగృహం విద్యా ర్థులు వివిధ క్రీడల్లో రాణించి జోనల్ క్రీడలకు ఎంపికైనట్లు ఎస్టి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి తెలిపా రు. గురువారం లింగాలలోని గిరిజన బాలుర వసతి గృహంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు క్రీడాకాలకు అభినందించారు. అచ్చంపేటలో నిర్వహించిన డివిజన్ స్థాయి అండర్- 17 కబడ్డీ, లాంగ్ జంపు యందు పదవ తరగతి చదువుతున్న నితిన్ తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అండర్ 14 కబడ్డీ విభాగంలో 8వ తరగతి విద్యార్థులు అస్వత్,చరణ్ లోకేష్ లు, షార్ట్ పుట్ విభాగంలో అస్వత్ సత్తా చాటుతూ జోనల్ క్రీడలకు ఎంపికయ్యారు. వివిధ పోటీలలో రాణించి చక్కని ప్రావీణ్యం కనబరుచుతూ మెరుగైన రీతిలో ప్రతిభ కనబరచిన నలుగురు విద్యార్థులను డివిజన్ క్రీడల ముగింపు వేడుకల్లో డిటిడిఓ ఫిరంగి, స్పోర్ట్స్ ఆఫీసర్ భీమ్లా నాయక్ అభినందించినట్లు తెలిపారు.

## వనపర్తి పట్టణంలోని 24వ వార్డులో బిజెపి సభ్యత్వం కార్యక్రమం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం ఆన్లైన్ ద్వారా పెద్ద ఎత్తున నమోదు చేసుకోవడం జరిగింది భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణం ఉపాధ్యక్షులు రాఘవేందర్ సాగర్, యువ మోర్చా నాయకులు వంశీకృష్ణ, పులిపాటి అంజి, నరసింహ, రామకృష్ణ హనుమంతు, మన్నెమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షల శిబిరం



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షల శిబిరం మదనాపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహించారు. వనపర్తి జిల్లా స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు లేకపోతే ఊర్లలో చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనలతో మనము రోగాల బారిన పడే అవకాశం ఉంది. దేశానికి సైనికులు ఎంత ముఖ్యమో ఊరికి పరిశుద్ధ కార్మికులు అంతే ముఖ్యం కాబట్టి పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసింది కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించుకోవాలని వారు కోరారు. కార్మికులు ఏ రాజకీయ నాయకులకు భయపడాల్సిన అవసరం లేదు మీకుఏదైనా సమస్యఉంటే కార్యదర్శి, సర్పంచ్, లేదంటే ఎమ్మార్వో,ఎంపీడీవో లకు తెలియజేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులు నాగన్న, అంజన్న,మాట్లాడుతూ మమ్మల్ని ఊర్లో చులకనగా చూస్తున్నారు ఆ ఊర్లో జంతువు చనిపోతే లేదంటే చెత్త ఎత్తకపోయినా మమ్మల్ని బెదిరిస్తున్నారు. మమ్మల్ని అగౌరపరచకుండా చెప్పి చేపించుకుంటే బాగుంటుంది అని అన్నారు. కార్మికుడు అంజన్న మాట్లాడుతూ మాకు ఇచ్చే డబ్బులు ఏవైతే ఉన్నాయో సకాలంలో వేతనాలు చెల్లించాలని మాకు ఇవ్వవలసిన పనిముట్లు సక్రమంగా అందించాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున్,వివిధ అధికారులు కలిసి వారికి పనిముట్లు సామాగ్రి అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్న కుమారి,కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ రాజేందర్, డాక్టర్ భవాని, ఉషనప్ప, పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## మిషన్ శక్తి మహిళా సమస్యలకు విముక్తి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో మిషన్ శక్తి మహిళా సమస్యలకు విముక్తి మహిళా సాధికారత కేంద్రం వనపర్తి జిల్లా గురువారం రోజు మహిళా సాధికారత బృందం సదస్సు ఏర్పాటు చేశారు. వివిధ గ్రామ సంఘాల సభ్యులకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించడం కోసం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి లు మహిళలు అని రంగాల్లో ముందుండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం ఎన్నో రకాలైన పథకాలను అమల్లోకి తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకు వివిధ రకాల జీవనో పాదులకు మరియు ఉపాధి పథకాలను అమల్లోకి తీసుకురావడం జరిగింది. వీటన్నింటిని కచ్చితంగా సంఘాలలో మహిళలు కచ్చితంగా వినియోగించుకుంటే ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగ పడతాయని తెలియజేస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే సామాజికంగా ధైర్యంగా శారీరకంగా శక్తివంతులుగా ఉండాలని కుటుంబ పరంగా మరియు ఇతర వ్యక్తుల వలన ఏదైనా సమస్య వచ్చినప్పుడు సంఘాల సమూహం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఉండాలని సంఘాల అధ్యక్షురాలుగా ఉన్న మీరంతా ప్రజా ప్రాతినిధ్యంలో భాగస్వాములుగా ఉంటారని ఆ మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఆపద సమయాల్లో 1818100 హెల్ప్ లైన్ నెంబర్ ల సహాయ సహకారాలు పొందవచ్చు అని అవగాహన కల్పించడం జరిగింది అనంతరం మహిళా సంఘాలలో అనుభవమైన మహిళ వృద్ధురాలికి వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా అజ్జకొల్లుకు చెందిన సంఘాలతో అనుభవం ఉన్న వృద్ధు సభ్యురాలికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం కృష్ణవేణి అధ్యక్షురాలు కార్యదర్శి మరియు సిసి విజయలక్ష్మి సిసి ధయానంద్ అకౌంటెంట్ మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## మెలుకువలు పాటిస్తే నీటి పైప్ లైనుల సమస్యల పరిష్కారం సులువు

### - ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం నాయక్



**లింగాల, మేజర్ న్యూస్:** మెలుకువలను పాటిస్తే త్రాగునీటి పైపుల సమస్యల పరిష్కారం సులువని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం నాయక్ సూచించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ నీటి సహాయకుల సామర్థ్యాల పెంపుకై ఇస్తున్న శిక్షణలో భాగంగా మూడవ రోజు గురువారం పైప్ లైన్ల నిర్వహణ- సమస్యల పరిష్కారానికి మార్గాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు అందించే గురుతర బాధ్యతను నెరవేర్చుతున్న గ్రామ నీటి సహాయకుల తమ వృత్తిలో సామర్థ్యం, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇంటింటికి ప్రతిరోజు సురక్షితమైన మంచినీరు అందించాలని ప్రభుత్వ మిషన్ భగీరథ లక్ష్యాన్ని సాధించడంలో అందరు భాగస్వాములు కావాలని అన్నారు. పైప్ లైన్ల లీకేజీలు, పగలడం ఇతర సమస్యలు ఉత్పన్నమైప్పుడు సమస్యను సత్వరమే పరిష్కరించి నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా పునరుద్ధరించాలని అన్నారు. పైప్ లైన్ ల లీకేజీలు, పగలడం ద్వారా నీరు వృధా కావడమే కాకుండా త్రాగునీరు కలుషితం అవుతుందని కాబట్టి పైప్ లైన్ నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు సురక్షిత మైన అందించాలని అన్నారు. మాస్టర్ ట్రైనర్ పైప్ లైన్ల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలు గూర్చి అవగాహన కల్పించారు.

## ఏకలవ్య విగ్రహా ప్రతిష్ట కొరకు స్థలం కేటాయించండి



**ఐజ.మేజర్ న్యూస్ :** అయిజ మండల ఎరుకలి సంఘం. గురువారం అయిజ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిన్న దేవన్న కమిషనర్ కు అయిజ మండల ఎరుకలి సంఘం వారు ఏకలవ్య విగ్రహా ప్రతిష్ట కొరకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం లో వారు మా కుల దైవం అయినటువంటి ఏకలవ్య విగ్రహం ఐజ పట్టణంలోని ఏదైనా ఒక ప్రధాన సర్కిల్లో ప్రతిష్ఠ చేసుకునేందుకు మాకు అవకాశం కల్పిస్తే విగ్రహ ఏర్పాటుకు అయ్యే ఖర్చును మేమే పోగుచేసుకుని విగ్రహాలు నిర్మించుకుంటామని అందుకు కేవలం స్థలం చూయించి మాపై దయ ఉంచాలని అంటూ ఐజ మండలంలో ఎస్టీ జనాభా ఎక్కువ మొత్తంలో ఉన్నందున 13వ వార్డును ఎస్టీ రిజర్వేషన్ కూడా చేశారు అందులో ఇప్పుడు వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు కూడా ఇంతటి ప్రాధాన్యత ఉన్న మా సామాజిక వర్గం దైవమైన ఏకలవ్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తే సమాజంలో మా సామాజిక వర్గానికి గౌరవము లభిస్తుందని మేము ఆశిస్తున్నాము కాబట్టి దయవుంచి మా కోరిక నెరవేరుస్తారని అనుకుంటున్నాం అని తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ తప్పకుండా మీ పనిని అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ , శివ , కిష్టన్న, పరుశరాముడు, వెంకటేష్,తిమ్మప్ప మరియు తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడుకి ఘన సన్మానం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ఎన్ పీ వెంకటేష్ ను గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి మీడియా సెల్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా బెనహర్ మాట్లాడుతూ, ఫుట్ బాల్ క్రీడాకారుడైన ఎన్ పి .వెంకటేష్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో ఉమ్మడి జిల్లాలో క్రీడా అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, నాయకులు ఫహీం, ఫక్రు, అంతయ్య, వెంకటలక్ష్మి, అబు బకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య చికిత్సలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రం లోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో గురువారం మండల ప్రజా పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం లో గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. మండల పరిధిలోని 14 గ్రామాల గ్రామపంచాయతీ 50 మంది పారిశుద్ధ్య కార్మికులు హాజరై వైద్య పరీక్షలను చేసుకున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనెలు, ఇతర వస్తువులను ఎంపీఓ నరసింహయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రూప శ్రీ, నికిత, వైద్య సిబ్బంది హైమావతి, ఉమా, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శులు రవికుమార్, పుష్ప,శర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాల బంద్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రైవేటు పాఠశాల డ్రైవర్లు, ఉపాధ్యాయులపై జరుగుతున్న అక్రమ దాడులకు నిరసనగా శుక్రవారం బంద్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణా ప్రయివేట్ టీచర్స్ ఫోరమ్, డ్రైవర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చారు. ఎలాంటి తప్పు లేకపోయినా జిల్లా కేంద్రంలోని అక్షర పాఠశాల డ్రైవర్, ఉపాధ్యాయులపై దాడులు చేశారని, శారీరకంగా, మానసికంగా వ్యక్తుల మీద దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రయివేట్ ఉపాధ్యాయుల మీద, డ్రైవర్స్ మీద జరుగుతున్న దాడులను ప్రభుత్వం దృష్టి పెట్టి ఉపాధ్యాయులకు, డ్రైవర్లకు రక్షణ కల్పించాలని కోరారు. సమాజానికి చదువు సంస్కారం నేర్పి భావిభారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయుల మీద జరిగే దాడులను ఖండిస్తూ ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయులకు, డ్రైవర్లకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రయివేట్ టీచర్స్ తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరమ్, డ్రైవర్స్ అసోసియేషన్ కోరారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీవారికి హితబోధ చేసిన మండల విద్యాధికారి రవీంద్రబాబు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పేరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన మండల విద్యాధికారి రవీంద్రబాబు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించే వంట వాళ్లకు బియ్యాన్ని పరిశుభ్రంగా మూడు లేదా నాలుగు సార్లు కడగాలని, బియ్యంలో పురుగులు లేకుండా రాళ్లు లేకుండా వాటిని శుద్ధి చేసుకోవాలని, మెనూ ప్రకారం వంటలు చేయాలని, వారంలో సోమవారం, బుధవారం, శుక్రవారం గుడ్లను పౌష్టికారంగా ఖచ్చితంగా ఇవ్వాలని , వంట వారికి చెప్పడం జరిగింది. ఉప్పేరు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి గౌరీ శంకర్ స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసార్ట్స్ పర్సన్ అజామ్ పాషాలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

### - దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు దాదపోగు వెంకటన్న

**ధరూర్ మేజర్ న్యూస్ :** దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలు ఈనెల 27న హైదరాబాద్‌రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం జోగులంబ జిల్లా అధ్యక్షులు దాద పోగు వెంకటన్న ఒక ప్రకటనలో తెలిపారు ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతారని వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో దళిత జర్నలిస్టులు హాజరై ఆయన కోరారు దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ప్రతి జిల్లాలో అక్రిడేషన్ కమిటీ లో ఒకరికి స్థానం కల్పించాలని అదేవిధంగా ప్రతి దళిత జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈనెల 27న హైదరాబాదులో అన్ని జిల్లాల కమిటీ లు తీర్మానం చేసే ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన కోరారు.

## స్వచ్ఛత హీసేవలో పాల్గొన్న ఎంపీడీవో



**అలంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని క్యాథూర్ గ్రామంలో పి హెచ్ సి సెంటర్ క్యాతురు లో స్పెషల్ చెకప్ డ్రైవర్ను అలంపూర్ ఇన్చార్జి ఎంపీడీవో పద్మావతి నిర్వహించారు. గురువారం రోజు గ్రామపంచాయతీల మల్టీపర్పస్ వర్కస్ లింగన్వాయి, క్యాతురు, భీమవరం, రేలంపాడు, జిల్లెల్ పాడు గ్రామం మల్టీపర్పస్ వర్కర్స్ ను హెల్త్ చెకప్ చేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో రహదారి ఏర్పాటు పూర్తి చేయాలి

### - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబగద్వాల్ జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలోని లింగమ్మ కుంట చెరువుకు ఆనుకొని ఉన్న రహదారి వాగు పై మోకాలి లోతు వరకు గుంతలు ఏర్పడ్డాయని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆరోపించారు. దీనితో గ్రామస్తులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గురువారం గ్రామస్తులతో కలిసి ఆయన గుంతలు పడిన రహదారి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెలరోజుల కిందట కురిసిన భారీ వర్షాలకు వాగుపై గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. వాగు ఉధృతంగా ప్రవహించడంతో నాడు అధికారులు హుటాహుటిన వచ్చిప్రమాదాలు పొంచి ఉన్నాయని ప్రజలకు తెలియజేసిపోయాయి తప్పనేటి కి మరమ్మతులు చేయడం లేదన్నారు. బుధవారం రాత్రి మరోసారి వాగు ఉధృతంగా ప్రవహించిందన్నారు. వాగు పై స్వల్పంగా నీరు ప్రవహించిన.. రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాక్కుపై గుంతలు లోతుగా ఏర్పడడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మండలంలోని పలు గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు అనునిత్యం ఈ రహదారి పై ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ఆర్ అండ్ బీ అధికారులు మరమ్మతులు చేయకుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే అధికారులు రహదారిపై మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నేటికీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్ట లేదన్నారు. అధికారులు స్పందించి మండల కేంద్రంలో కూడా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జిల్లా కలెక్టర్ ను కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలియచేస్తామన్నారు. రోడ్డును పరిశీలించిన వారిలో ఫోటో స్టూడియో జేమ్స్,ఎసురాజు,శివన్న,తిరుమల్ ఇతరులు ఉన్నారు.

## ముగిసిన ఎస్‌విఎస్ కళాశాల దవఖాన సిల్వర్ జూబ్లీ మెడ్ ఎక్స్పో-2024

### - ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం -ఎండి ప్రొఫెసర్ డాక్టర్ కేజే రెడ్డి




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ఎస్వీఎస్ ఆసుపత్రి నిర్మించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో ఎస్వీఎస్ ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా ఎస్వీఎస్ మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రి మెడ్ ఎక్స్పో -2024 ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎక్స్పోలో భాగంగా 25 డిపార్ట్మెంట్స్ భాగస్వామ్యంతో 2000 ప్రదర్శనలు నిర్వహించామని ఎస్వీఎస్ కళాశాల ఆసుపత్రి ఎండి ప్రొఫెసర్ డాక్టర్ కేజీ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ కేజీ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 19 నుండి 26వ తేదీ వరకు 8 రోజులు ఎక్స్పోను నిర్వహించామని అరవైరెండు వేలమంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి ఎగ్జిబిషన్ సందర్శించారని తెలిపారు .ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి తర్వాత ప్రజలకు తక్కువ ధరలో వైద్యం అందిస్తున్న ఏకైక ఆసుపత్రి ఎస్వీఎస్ ఆసుపత్రే అని అన్నారు .కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలలో డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్నారని తెలిపారు .ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజల ఆదరా భిమానాలు చూరగొన్నదని కొనియాడారు. మెడికల్ కళాశాలలో నిష్ణాతులైన ప్రొఫెసర్ల చే మెడికల్ విద్యార్థులకు బోధిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ బడుల నుండి విద్యార్థులు హాజరై ఎక్స్పో ప్రదర్శనను చూసి వారు కూడా భవిష్యత్తులో డాక్టర్ కావాలనే మక్కువ పెంచుకోవడానికి అవకాశం అన్నారు. ఎమ్మారై స్కాన్ ద్వారా మెదడు మరీక్షను 5 నిమిషాలలో పూర్తి అవుతుందని, అత్యాధునిక పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు, ఉద్యోగస్తులు సంపాదనతో పాటు ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలి అన్నారు. దినసరి జీవితంలో చిన్నపాటి వ్యాయామము, నడకను అలవర్చుకోవాలని అన్నారు. తప్పనిసరిగా సంవత్సరానికి ఒకసారి ఆసుపత్రికి సందర్శించి పూర్తి పరీక్షలు చేసుకోవాలి అన్నారు. అక్టోబర్ 10న వరల్డ్ ఆర్థరైటిస్ డే నిర్వహిస్తామని తెలిపారు. న్యూ టౌన్ చౌరస్తా నుండి ఎస్వీఎస్ ఆసుపత్రి వరకు మారథాన్,వాకథాన్ నిర్వహిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ వివిఎస్ కళాశాల, ఆసుపత్రి ఎండి ప్రొఫెసర్ డా: కేజే రెడ్డి, డైరెక్టర్ రామిరెడ్డి, డా: కేపీ జోషి ప్రిన్సిపల్ ,డా:రోహిత్ దీక్షిత్ వైస్ ప్రిన్సిపల్ ,డా: సునీల్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రో బయాలజీ , డాక్టర్లు పాల్గొన్నారు.

## చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

### - కృష్ణవేణి చెరకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే. రాజన్న



**అమరచింత, మేజర్ న్యూస్:** చెరుకు పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ప్రభుత్వానికి కృష్ణవేణి చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాజన్న డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండల పరిధిలోని చంద్రఘడ్ లో చెరుకు రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని ఆందోళన చెందారు. అనేక ఏండ్లుగా రైతులు చెరుకు పంటలను పండించిన లాభం లేకుండా పోయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. రైతులు చెరుకు పంటలకు బదులుగా వరి, పత్తి, మినుము, ఆయిల్ ఫామ్ పంటలకు మాకు చూపెడుతున్నారని ఆయన తెలిపారు. చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు లేకనే రైతులు ఇతర పంటలను చేయుటకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అనేకసార్లు చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేసి కృష్ణవేణి యజమాన్యంతో చర్చలు, ఆందోళనలను చేస్తున్న లాభం లేకుండా పోయిందని రాజన్న ఆందోళన చెందారు. రైతులకు నాణ్యమైన చెరుకు విత్తనాలను సరఫరా చేసి అధిక దిగుబడి పంటలను వచ్చేటట్లు ఏర్పాటు చేయాలని యాజమాన్యానికి చేశారు. పెరిగిన ధరలు కనుగుణంగా చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున చెరుకు రైతుల చే ఆందోళన కార్యక్రమంలో చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం చెరుకు రైతు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాజన్న తెలిపారు. అధ్యక్షులుగా ఎన్. నల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా శివారెడ్డి, సత్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా పల్లె సత్యారెడ్డి, సహాయ కార్యదర్శులుగా చంద్రుడు, కర్ర సుదర్శన్, సలహాదారులుగా అశోక్, శంకర్, భీమన్న, కమిటీ సభ్యులుగా రాంరెడ్డి, జయరాములు, ఆంజనేయులు, జనార్ధన్,, రాముడు లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## మా కొద్దు ఏకీకృత పెన్షన్ : సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గురువారం నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం పిలుపుమేరకు సీపీఎస్ యూనియన్ జిల్లావ్యాప్తంగా కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇటీవల కేంద్రం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వివిధ మండలాల్లో నల్ల బ్యాడ్జీలతో, పెన్షన్ ఆక్రోశ్ మార్చ్ పేరిట తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ, కేంద్రం క్యాబినెట్ ఆగస్టు 24న ప్రకటించిన ఏకీకృత పెన్షన్ విధానము దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులని తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలిపారు. యుపిఎస్ విధానం కేవలం షేర్ మార్కెట్‌కు మరింత సొమ్మును తరలించడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి సామాజిక భద్రతను చేకూర్చలేదని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయని, సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుందని, సంపద సృష్టించే వారు వృద్ధాప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేకపోతున్నారని వాపోయారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త మున్నూరు చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర, వెంకటయ్య గౌడ్, గోవర్ధన చారి, గోవర్ధన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలోనీ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని సి హెచ్ ఓ జయమ్మ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ సీ వైద్య అధికారి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామీణాల ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులకు అన్ని రకాల వైద్యాలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ సిబ్బందిని తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన, హెచ్ సీవో బీరయ్య, పుల్లమ్మ. సూపర్వైజర్. నర్సింలు, వెంకటయ్య. ఏఎన్ఎమ్‌లు. ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు చీరల పంపిణి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామం లో తన కుమార్తె వర్షిత జన్మదినాని పూరస్కరించుకొని గ్రామంలోని నిరుపేద మహిళలకు చీరలను ఆకలి బువ్వ సేవ సమితి వ్యవస్థాపకులు వడ్డేమాన్ రాజేంద్ర,గురువారం గ్రామస్తుల తో కలిసి నిరుపేద మహిళలకు ఆయన చీరలను పంపిణీ చేశారు ప్రతీ ఏడాది తన కుమార్తె జన్మదినం రోజు పేదల కు సేవ కార్యక్రమం చేస్తానని అందులో భాగంగా నే ఈ ఏడాది కూడా నిరుపేద మహిళలకు చీరల పంపిణి చేయడం జరిగిందని వడ్డేమాన్ రాజేంద్ర తెలిపారు. గ్రామస్తులు బోరింగ్ శ్రీను, ఆత్మకూరు చంద్రన్న, బైని బాలకిష్టన్న,సీరాజ్, లతో పాటు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** మండలంలో నీ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రాహుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ. గ్రామీణాల ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులకు బిపి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అనిల్ కుమార్ డాక్టర్ రాజేష్ నాయక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎమ్ లు పద్మ రోజమ్మ భాగ్యమ్మ. ఎల్ డి సి కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు ల్యాబ్ టెక్నీషియన్ మునేశ్వరి ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబర్25 వ్యతిరేకంగా నిరసన



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** ఇటిక్యాల మండల కేంద్రంలో గురువారం జీవో నెంబర్ 25 వ్యతిరేకంగా నిరసన తెలిపారు జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండల ఎస్ జి టి యు ఉపాధ్యాయులు, అలాగే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడంలో స్టూడెంట్ అండ్ టీచర్లు రేషియో ను జీవో వున్నట్లు కాకుండగా ప్రాథమిక పాఠశాలలను కాపాడే విధంగా సర్దుబాటు చేయాల్సిందిగా మండల విద్యాధికారికి వినతి పత్రాన్ని అదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యు ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండలాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఇసుక టిప్పర్ పట్టివేత కేసు నమోదు : ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇసుక టిప్పర్ పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాలు మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లడం జరిగిందన్నారు, ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన కూరాకుల సురేష్ అనే వ్యక్తి తన టిప్పర్ లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నటువంటి కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ కు తరలించి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై వెల్లడించారు, అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## ఇయర్ ఫోన్స్ వాడకాన్ని తగ్గించండి, చెవిటితనాన్ని నివారించండి

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జాతీయ చెవిటితనం నివారణ, నియంత్రణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఆఫీస్ ఆవరణలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్స్ విరివిగా వాడుతున్నారు . ఇయర్ ఫోన్స్, హెడ్ ఫోన్స్, బ్లూటూత్ ఎక్కువసేపు వినియోగించకూడదని, ఎక్కువసేపు వినియోగించడం వల్ల చెవి వినికిడి సమస్యలు దరిచేరుతాయన్నారు. ఎవరికైనా చెవి పోటు, చెవిలో చీము కారడం తదితర సమస్యలు, వస్తే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలియజేశారు. శబ్ద తీవ్రత 100 డేసిబుల్స్ కంటే ఎక్కువగా వున్న వాటిని వినడం వల్ల చెవిటి దినానికి దారి తీయవచ్చు. %ఞ.జీ% సౌండ్ వాడకాన్ని ప్రోత్సహించవద్దని తెలియజేశారు. శబ్ద కాలుష్యం వల్ల మానసిక శారీరక ఆరోగ్య సమస్యలు దరి చేరుతాయి. ముఖ్యంగా చిన్నారులలో స్క్రీన్ టైం(మొబైలు, ట్యాబులు చూడడం) వినియోగాన్ని ప్రోత్సహించకూడదన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో డా.వెంకటదాసు, డా. శ్రీనివాసులు,డా. కృష్ణమోహన్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.రవికుమార్, స్థానిక వైద్య అధికారి డా.నారాయణ స్వామి, డి.పి.ఓ. రేనయ్య, పర్యవేక్షణ అధికారులు, వైద్య సిబ్బంది, %ూచీవీం%, మాతృభూమి నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్కువ సమయంలో.. ఖర్చులు లేని న్యాయం

### - లోక్ అదాలత్ లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ గంటా కవితా దేవి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజలకు తక్కువ సమయంలో, ఖర్చులు లేని న్యాయం అందించడానికి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు. గురువారం జిల్లాలోని కే ఎల్ ఐ క్యాంపులోని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్– కేం– అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్ట్ లో మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు ఈనెల 28 తేదీన జాతీయ లోక్ అదాలత్ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ ద్వారా పరిష్కరించబడతాయని చట్టపరమైన వివాదాలు, రుణాలు, భూసమస్యలు, కుటుంబ వ్యవహారాలు, చెల్లింపులు మొదలైన సివిల్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించడం జరుగుతుందని, ఇక్కడ రెండు వర్గాల వారు ఒకరి నొకరితో రాజీ చేసుకోవడం ద్వారా కేసు ముగుస్తుందని అన్నారు. కక్షి ధారులు ముందుకు వచ్చి రాజీ మార్గాన్ని అనుసరించడం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందని ఆమె తెలిపారు. పరిష్కరించబడిన సివిల్ కేసులకు సంబంధించి కోర్ట్ ఫీజు తిరిగి వారికి చెల్లించబడుతుందని ఆమె అన్నారు. కేవలం చిన్న చిన్న క్రిమినల్ కేసులు మాత్రమే అనగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, చిన్నపాటి దాడులు లోక్ అదాలత్ లో పరిష్కరించబడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. అనంతరం కోర్ట్ ఆవరణలో నెరెళ్ల వెంకట హైమ పూజిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, దారవత్ ఉదయ్ నాయక్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశస్త్ యాప్ సర్వే గురించి ఉపాధ్యాయులకు శిక్షణ : జిల్లా విలీన విద్యా సమన్వయకర్త వెంకటయ్య



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 'ప్రశస్త్' యాప్ ద్వారా సర్వే నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విలీన విద్యా సమన్వయకర్త వెంకటయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రం తెల్కపల్లి నందు పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశస్త్ సర్వేలో భాగంగా ఈనెల 26 నుంచి అక్టోబరు 26 వరకు ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ 60 అంశాలపై ప్రాథమిక సర్వే నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల రీసోర్స్ పర్సన్ రాజశేఖర్ రావు మరియు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రాజవర్ధన్ రెడ్డి ప్రశస్త్ యాప్ యొక్క వినియోగం మరియు విద్యార్థులలో శారీరక, మానసిక మరియు విద్యా సంబంధిత లోపాలను ఎలా గుర్తించాలనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి మరియు కాంప్లెక్స్ సెక్రటరీలు చంద్రశేఖర్, సుదర్శనాచార్యులు, మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోచాహించరాదు : కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను ప్రోచాహించరాదని కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలకపల్లి మండల కేంద్రము లో శాంతి నికేతన్ విద్యాలయం లో బాల్య వివాహాలు చేయరాదని. బాల్య వివాహాలను నిరోధించడం, సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తానని విద్యార్థులు. ఉపాధ్యాయులు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు. అది చట్ట ప్రకారం నేరం. దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ–100కు, కోనేరు కొనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ , బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్య క్రమం ప్రిన్సిపల్ దీపా సెబాస్టియన్. శ్రీను. వెంకటేశ్వర్లు. రాజేందర్ ప్రసాద్. రమేష్. కళ్యాణ్. తిరుపతయ్య. పర్షరములు. సురేందర్ రావు.. ఇంద్ర కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశస్త్ యాప్ సర్వే కోసం ఉపాధ్యాయులకు శిక్షణ : జిల్లా విలీన విద్యా సమన్వయకర్త వెంకటయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాలల్లో 'ప్రశస్త్' సర్వే నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విలీన విద్యా సమన్వయకర్త వెంకటయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రం తెల్కపల్లి నందు పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశస్త్ సర్వేలో భాగంగా ఈనెల 26 నుంచి అక్టోబరు 26 వరకు ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ 60 అంశాలపై ప్రాథమిక సర్వే నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల రీసోర్స్ పర్సన్ రాజశేఖర్ రావు మరియు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రాజవర్ధన్ రెడ్డి ప్రశస్త్ యాప్ యొక్క వినియోగం మరియు విద్యార్థులలో శారీరక, మానసిక మరియు విద్యా సంబంధిత లోపాలను ఎలా గుర్తించాలనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి మరియు కాంప్లెక్స్ సెక్రటరీలు చంద్రశేఖర్, సుదర్శనాచార్యులు, మల్లేష్ మరియు రీసోర్స్ పర్సన్ రాజశేఖర్ రావు మరియు ఐఈఆర్పి రాజవర్ధన్ రెడ్డి మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం చేశారు గ్రామానికి చెందిన కోళ్ల లింగయ్య తెలుగు చిన్న నరసింహ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా మున్నూరు గ్రామానికి చెందిన పానుగంటి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి నాగయ్య బాలయ్య యాదయ్య మున్నూరు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దిరుమల యాదవ్ నరసింహ రాములు చెన్నయ్య గజ్జల రాములు సత్యన్న స్వామి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## విలేఖరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సింగిల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** గుండెపోటుతో మృతి చెందిన బాధిత కుటుంబానికి పరామర్శించి సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలో గురువారం గుండెపోటుతో మృతి చెందిన సినియర్ విలేఖరి రఘుపతి రాథోడ్ పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సీనియర్ పాత్రికేయులు రఘుపతి రాథోడ్ మృతి బాధాకరమని అన్నారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటగిరి డైరెక్టర్ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## అంతిమ సంస్కారానికి 5000ల ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని పోమాల్ గ్రామానికి చెందిన గొడుగు రామచంద్రయ్య అకాలమరణానికి చింతిస్తూ పోమాల్ మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో 5000ల రూపాయలను గొడుగు రామచంద్రయ్య అంత్యక్రియలకై అందజేశారు ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు కొందూటి నరేష్, ఉపాధ్యక్షులు కుక్కిందరాములు, ప్రధాన కార్యదర్శి మందులయాదయ్య, గుట్టమీది నర్సింలు, కావలి ఎల్లప్ప, మందుల శ్రీశైలం కుక్కింద వెంకటయ్య, బుడ్డోళ్ళగోపాల్, మందులనరేష్, గుట్టమీదఎల్లప్ప గుట్టమీది గోపాల్, మందుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓలకు ఆహ్వాన వీడ్కోలు సన్మానాలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** భూత్పూర్ మండలానికి నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన ఉషారాణి కి ఇంతకు ముందు ఎంఈఓగా పనిచేసిన నాగయ్యకు గురువారము ఎంఆర్సిలో పీఆర్టీయుటిఎస్ భూత్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి బాలరాజు,కృష్ణ మాట్లాడుతూ విధుల పట్ల నిబద్ధతతో మెలిగి విద్యార్థుల ప్రగతికి కృషి చేసేందుకు సంఘం ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. భూత్పూర్ మండలానికి ఎంఈఓ గా సేవలందించి మండల విద్యాభివృద్ధికి కృషి చేసిన నాగయ్యను ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వారు వీడ్కోలు పలుకుతూ సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ మండల అసోసియేట్ అధ్యక్షులు సాయిరాం రెడ్డి ఉపాధ్యక్షులు దస్తయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సురేష్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిరాం గౌడ్, కొప్పోలు యాదయ్య ,వీరేశు, రాంప్రభు, సునీత పద్మమ్మ, బాల్ రెడ్డి, శశిధర్ గౌడ్, శేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు విద్యార్థులు పాఠశాలకు వచ్చే పోయే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాముడు తెలిపారు. గురువారం మధ్యాహ్నం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకొండ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై రూరల్ ఎస్ఐ రాముడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దుఖాణ సముదాయ నిర్మాణానికి భూమి పూజ



కల్వకుర్తి మేజర్న్యూస్: కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో దుఖాణ సముదాయ నిర్మాణానికి పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నాబార్డ్ నిధులతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు జనార్దన్ రెడ్డి తెలిపారు, యసంగి సీజన్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచుతామని చైర్మన్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్, సీఈఓ గుద్దేటి వెంకటరెడ్డి, డైరెక్టర్ పుల్లారెడ్డి, రాము నాయక్, ఎండి ఫరీద్, కృష్ణ గౌడ్ రైతులు తదితరులు ఉన్నారు.

## ఆలంపూర్ మున్సిపాలిటీలో స్వచ్ఛత ఈ సేవ



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత ఈ సేవ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు చేతి వృత్తి కళాకారులను మరియు పట్టణంలోని గురుదేవ్ స్కూల్ నృత్య కళాకారులను మున్సిపల్ అధికారులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు నితీష్, నరసింహ, షేక్ష, వెంకట్ రాములు, ఆంజనేయులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** మండల విద్యాశాఖ అధికారిగా లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టారు, మండల నోడల్ అధికారి బషీర్ అహ్మద్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఒకే ఎంఈఓ కు ఎక్కువ మండలాలకు బాధ్యతలు అప్పగించడంతో పర్యవేక్షణ కొరవడిందని భావించిన ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో సీనియర్ జిహెచ్ఎంలకు మండల నోడల్ అధికారిగా బాధ్యతలను అప్పగించారు. కాగా ఇటీవలనే ప్రభుత్వం మండల నోడల్ అధికారి నీ తొలగిస్తూ జిహెచ్ఎంలకు ఎంఈఓ బాధ్యతలను అప్పగించారు. మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బషీర్ అహ్మదును కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు, సిఆర్పి హరిలాల్, మెసెంజర్ రవివర్మ సన్మానించారు.

## నూతన విద్యాశాఖ అధికారులకు సన్మానం...



**కోస్గి మేజర్ న్యూస్:** విద్యా వ్యవస్థ ప్రక్షాళన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ అన్నీ మండలాలకు విద్యాధికారులను కేటాయించింది. ఇందులో భాగంగా గుండుమాల్ మండలానికి శేఖర్ రెడ్డి, కోస్గి మండలానికి శంకర్ నాయక్, ను నియమించారు. ఈ సందర్భంగా గురువారం కోస్గి మండల విద్యావనరుల కేంద్రం లో కోస్గి మండల పి ఆర్ టి యు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎంఈఓల కు శాలువా పూలమాలాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన మండల విద్యా శాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని నూతన ఎంఈఓలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా పీఆర్ టి యూ ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కోస్గి శాఖ అధ్యక్షులు రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,వార్ల మల్లేశం, నాయకులు పవన్ కుమార్, వెంకటేశ్వర్ రావు, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీచేత సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ , నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, అసెంబ్లీ నాయకులు సందకృష్ణ, చంద్రశేఖర్, బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ ఎల్ఎస్ చౌహన్ -జిల్లా ఎస్పీ ఆఫీస్ని తనిఖీ చేసిన డిఐజి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** నాగర్కర్నూల్ జిల్లాలో పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్, కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ లో ఉన్న అన్ని విభాగాలను జోగులాంబ గద్వాల్ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్ తనిఖీ చేసి రికార్డ్స్ అన్ని పరిశీలించడం జరిగింది , తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లలో మరియు జిల్లా లెవల్ లో పోలీస్ ఆఫీసర్స్ అందరూ మంచిగా పని చేసి మన రాష్ట్రా పోలీసులకు మంచి పేరు తెచ్చేలా చూడాలని తెలిపారు. ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా పని చేయాలని పోలీస్ ఆఫీసర్స్ అందరిక్ కి దిశ నిర్దేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ తో పాటు %ూణణుూా% లు సిహెచ్ రామేశ్వర్ , టిపి భరత్ మరియు నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## జడ్చర్లలో శ్వేత జయంతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి చర్లకోల శ్వేత మొదటి జయంతిని జడ్చర్ల లోని వారి నివాసం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వారి కుమార్తె స్ఫూర్తి నివాళి అర్పించి పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అభిమానులు పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ముందుగా జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,ఆ తరువాత సత్యేశ్వర ఆశ్రమం,వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలి - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.రాజు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయంగా ఉన్నాయని సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు గురువారం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సి. రాజు మాట్లాడుతూ, సంక్షేమ హాస్టల్లో గురుకులలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు వసతి గృహాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసే విద్యార్థులకు సరైన వైద్యం అందించాలని అలాగే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని వారు కోరారు.

## విలేకరి రఘుపతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాంజీ నాయక్



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలకు చెందిన గిరిజన నాయకులు, విలేఖరి రఘుపతి రాథోడ్ మృతి గిరిజన సంఘానికి తీరని లోటు అని గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు, సామాజిక కార్యకర్త రాంజీ నాయక్ అన్నారు. గురువారం రఘుపతి రాథోడ్ పార్థివ దేహం వద్ద తన అన్న కాంగ్రెస్ నాయకులు రాజుతో కలిసి పుష్పకచ్ఛ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాంజీ నాయక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, మనోధైర్యం కల్పిస్తూ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారత చాటుకున్నారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆదుకుంటారని భరోసా కల్పించారు.

## విద్యాధికారిని సన్మానించిన మండల వ్యాయామ ఉపాధ్యాయులు



**ఐజ.మేజర్ న్యూస్ :** అల్లంపూర్ తాలూకా ఐజ నూతన మండల ఎంఈఓ రాములు దయాల్ ని సన్మానించిన ఐజ మండల వ్యాయామ ఉపాధ్యాయులు, సన్మానించిన అనంతరం ఎంఈఓ రాములు క్రీడలలో ఐజ మండలంను బాగా అభివృద్ధి చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ పీడీ, పియిటీలు రఘు, సుబ్బన్న, సూర్యచంద్ర, శ్యాం ప్రసాద్, శివరాజ్, ప్రకాష్, నరహరిలు పాల్గొన్నారు.

## పార్వతమ్మ మృతి పట్ల నివాళులర్పించి బుచ్చి లింగం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బుచ్చిలింగం తల్లి పర్వతమ్మ వయోభారంతో మృతి చెందింది ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పార్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పిచారు బుచ్చిలింగం కుటుంబానికి మనోధైర్యం చెప్పారు బుచ్చిలింగం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు మాజీ మంత్రి వెంటమద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు మోజర్ల మాజీ సర్పంచులు గట్టు మన్యం, మార్చ నాగరాజు, సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,శివరాజ్, జనార్దన్, పల్లె సత్యనారాయణ, గట్టు దయాకర్, గట్టు ధనంజయ్, గట్టు రమేష్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు జీతాలు వెంటనే ఇవ్వాలి తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరం ఇంటర్ అకాడమిక్ ఇయర్ ప్రారంభమై నాలుగు నెలలు అయినా నాలుగు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో పని చేస్తున్న అథితి అధ్యాపకులకు జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలలు అవుతున్నా వారికి జీతాలు ఎందుకు ఇవ్వడం లేదు అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై దృష్టి పెట్టి పెండింగ్ లో ఉన్న జీతాలు అందరికి వెంటనే విడుదల చేయాలని అదే విధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అతిథి అధ్యాపకులు సమ్మె చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని రామలింగం, మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో బాగంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య శిబిరం ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఈ యొక్క ఆరోగ్య శిబిరాన్ని పారిశుద్ధ కార్మికులు అందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ లలో పారిశుద్యా కార్మికులు క్రమం తప్పకుండా పని చేస్తున్నారు కావున పరిశుద్ధ కార్మికులందరూ ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ ఎంపీ ఓ సుదర్శన్ పీహెచ్సీ కడుకుంట్ల మెడికల్ ఆఫీసర్ రాకేష్ రెడ్డి మరియు అందరూ పంచాయతీ కార్యదర్శులు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా వర్కర్లు, కడుకుంట్ల ప్రాథమిక హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన కాసోజు అలివేలమ్మ అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు గురువారం మృతురాలి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, తక్షణమే 3వేల రూపాయల నగదును మృతురాలి కూతురు వసంతకు అందించారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్, వైస్ చైర్మన్ శ్యాం సుందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి, గ్రామ యువజన కాంగ్రెస్ అద్యక్షులు శ్రీహరి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, మాజీ వార్డ్ మెంబర్ మౌనిక మల్లయ్య, నాయకులు వడ్ల శివ, పెరుమల్ల శ్రీశైలం, ఎముక రాము, మదన శ్రీను, ఎముక గణేష్, రామస్వామి, యర పరుషరాములు, డొక్కా శ్రీశైలం, తోటపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

# తెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

### - ప్రభుత్వం పేరు మార్పు పై పునరాలోచన చేయాలి. - జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగు యూనివర్సిటీ కి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు మార్పు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు గురువారం వనపర్తి జిల్లా సమీకృత భవనంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతిపత్రం అందజేశారు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని తెలుగు రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం యూనివర్సిటీకి పేరును ఎలా తొలగిస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సురవరం ప్రతాపరెడ్డి పేరు యూనివర్సిటీకి పెట్టాలని నిర్ణయానికి తాము వ్యతిరేకం కాదని ఏదైనా ఇతర యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి పేరు మార్చడం సబబు కాదని అన్నారు పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేశారు అలాంటి వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు యూనివర్సిటీ పేరు మార్పు ప్రభుత్వం విరమించుకోకుంటే మున్ముందు రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ రాజయ్య, ప్రధాన కార్యదర్శి దాచా లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎలిసెట్టి విజయకుమార్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రత్యేక జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు గుంత మౌనిక, రాష్ట్ర రైస్ మిల్లర్స్ కోశాధికారి రమణ, వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, రైస్ మిల్లర్ అంగడి నరేందర్, మండల అధ్యక్షులు ఇతర ఆర్యవైశ్య నాయకులు మహిళా నాయకులు చవ్వా పండరయ్య లగిశెట్టి వెంకటస్వామి, పాల్గొన్నారు

# లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా సంతోష్ నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో గురువారం జరిగిన సమావేశంలో లంబాడ హక్కుల పోరాట సమితి మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది.మండల అధ్యక్షులుగా మూడవత్ సంతోష్ నాయక్,గౌరవ అధ్యక్షులుగా కాట్రావత్ శంకర్ నాయక్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి.చందు నాయక్,అసోసియేషన్ అధ్యక్షులుగా కే.అంబదాస్ నాయక్,ఉప అధ్యక్షులుగా రామ్ చందర్ నాయక్,సంతోష్ నాయక్,సేవియా నాయక్,ప్రధాన కార్యదర్శిగా విస్లావత్ మంగ్య నాయక్,కార్యదర్శులుగా గోవిందు నాయక్,వినోద్ కుమార్ నాయక్,సహాయ కార్యదర్శులుగా కేతావత్ సక్రియనాయక్,చందర్ నాయక్,కోశాధికారిగా వెంకటేష్ నాయక్,మహిళా అధ్యక్షురాలుగా జ్యోతి నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్,గౌరవ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మూడవత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి,జిల్లాకమిటీకి,మండలంలోని మన నాయకులందరికీ ధన్యవాదాలనీ,నేను మన జాతి అభివృద్ధి చైతన్యం కొరకు కృషి చేస్తానని మనవారికి ఎక్కడ ఎవరికైనా ఏ సమస్యలు వచ్చిన నేను ముందు ఉంటానని మనవారు రాజ్యాధికార దిశగా అడుగులు వేయడానికి,మన హక్కుల సాధనకై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోళ్లగుట్ట తులసి రామ్ నాయక్,జిల్లా కార్యదర్శి మాన్య నాయక్,లక్ష్మణ్ నాయక్,నాయకులు నీల్య నాయక్, భాస్కర్ నాయక్,గోపాల్ నాయక్, రాజు నాయక్, ప్రేమ్ కుమార్ నాయక్,చందు నాయక్,పీర్య నాయక్,రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో పరిశోధనలు కొనసాగాలి : ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మ



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జరిగే మూడు రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో రెండో రోజు డేటా సేకరణ మరియు రిపోర్ట్ రైటింగ్ పై నిర్వహించారు. ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మ, ఉస్మానియా యూనివర్సిటీ మాట్లాడుతూ, శాస్త్రీయ పద్ధతులలో పరిశోధన లో జరగాలని,డేటా సేకరణ పద్ధతులు, అవి ప్రాథమిక డేటా సేకరణ, ద్వితీయ డేటా సేకరణ అని రెండు రకాలు ఉంటాయని, డేటా యొక్క ప్రాధాన్యత ను, అదేవిదంగా డేటా ను క్రమపద్ధతి లో ఎలా పొందు పరచలో, అవసరమగు టూల్స్ ఎన్నిక, శాంపిల్ యొక్క పరిమాణం, శాంప్లింగ్ టెక్నిక్కులను, ప్రశ్నోత్తరాల సేకరణ మోడల్ లను రీసెర్చ్ మెథడాలజీ లో ఎలా అన్వయించుకోవాలనే అంశాలను వివరించారు. తెలంగాణ మహిళా యూనివర్సిటీ అధ్యాపకురాలు సబిహా షరీఫ్ మాట్లాడుతూ, సేకరించిన డేటా ను ఏ విధంగా రీసెర్చ్ రిపోర్ట్ గా రాయాలి, కోడింగ్, డెకొడింగ్, యాడ్డింగ్, ఎడిటింగ్, డిలీటింగ్ లను సందర్భాను సారంగా వాడి ఎలాంటి ప్లేగిరిసమ్స్ లేకుండా మంచి రీసెర్చ్ రిపోర్ట్ తయారు ఎలా చెయ్యాలో వివరించారు. కార్యక్రమం లో పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, లైబ్రరీ కోఆర్డినేటర్ డా అనురాధ, కన్వీనర్ డా జిమ్మీ కార్టన్, కో- కన్వీనర్ డా వెంకట రాఘవేందర్, అధ్యాపకులు డా శివ లింగం, రాజు, వివిధ కాలేజీ ల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం రెండు లక్షలు సహాయం - జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ సంఘం భవనానికి 2 లక్షల రూపాయలు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు గురువారం ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు జమ్ముల మాణిక్యం మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం భవనం కోసం రెండు లక్షల రూపాయలు అందజేసిన వెల్దండర్ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇటీవలే ప్రారంభమైన ముదిరాజ్ కమ్యూనిటీ సంఘం భవనంకి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశదీప్ రెడ్డి 1 లక్ష యాభై వేలు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్ 1లక్ష రూపాయలు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఐదు లక్షల పోసిటింగ్ ముదిరాజ్ సంఘం భవనం కోసం అందించడం జరిగిందని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిలికేశ్వర శ్రీను, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోల శ్రీను, కావలి సత్తయ్య,మాజీ సర్పంచ్ సత్తయ్య, రాగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు కలెక్టర్, డీఐజీ కి ఆహ్వానం




**ఆలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణా రాష్ట్రంలోని శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ దేవి శరన్నవరాత్రి బ్రహ్మో త్సవాలకు కర్నూలు జిల్లా కలెక్టరు పి. రంజిత్ బాషాకు, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కు అలంపూరు జోగులాంబ దేవస్థానం అధికారులు, అర్చకులు ఆహ్వానం అందించారు. ఈ మేరకు గురువారం జోగులాంబ ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ , సీనియర్ అసిస్టెంట్ శేఖర్ లు కర్నూలులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిశారు . అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు జరిగే దేవీ శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరారు. ప్రతీ ఏటా ఏపీ ప్రభుత్వం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలను కలెక్టరు చేతుల మీదుగా అందజేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. అదే సాంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించాలని విజ్ఞాప్తి చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. తప్పకుండా సాంప్రదాయాన్ని కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. దసరా ఉత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. తప్పకుండా వస్తానని చెప్పారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మండల నూతన ఎంఈఓ గా నిజాముద్దీన్ బాధ్యతలు స్వీకరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన విద్యాధికారిగా నిజముద్దీన్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల నోడల్ అధికారిగా, ముడుమల్ జడ్పీ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తు మండల ఎంఈఓ గా పదోన్నతిలో అదనపు బాధ్యతలు అప్పగించారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో నిజాముద్దీన్ బాధ్యతలు చేపట్టారు. ఆనంతరం ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల పిఆర్టియు సంఘం సభ్యులు ఎంఈఓ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విరుపాక్షప్ప పాటిల్, జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్, సంతోషి, పిఆర్టియుటి మండల అధ్యక్షులు ఢీ. శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్. శివరాజ్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్ పాటిల్, కార్యదర్శి వి. రామకృష్ణ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సిద్దిలింగప్ప పాటిల్, నాగభూషణం, ఈరన్న, గంగాధర్, బి. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సి. నాగరాజు, కుర్మయ్య, శ్రీనివాస్, వినోద్, నరేష్, సీఆర్పీస్ అమీన్ రెడ్డి, రమేష్, ఐఈఆర్పీ నగేష్ పాల్గొన్నారు.

భూమి భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ... పెబ్బేరులో

## ఘనంగా జయంతి వేడుకలు...

మహిళ యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయం...

జిల్లా రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సి కృష్ణయ్య..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూమికోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, తెలంగాణ నిజాం పాలన లోని, నల్గొండ,వరంగల్ జిల్లాలో దేశ్ముఖ్ దొరలతో పోరాటం చేసిన నిప్పు కనిక, వీర యోధురాలు, సాయుధ పోరాటానికి తొలి అడుగు వేసిన వీర వనిత, ప్రపంచంలోనే పోరాట యోధురాలుగా గుర్తింపు పొందిన, చిట్యాల ఐలమ్మ యొక్క 129 వ జయంతి వేడుకలను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలలో అధికారికంగా, గొప్పగా నిర్వహించడం జరిగింది, పెబ్బేరు మండలం లో గురువారం నిర్వహించిన చిట్యాల ఐలమ్మ జయంతి కార్యక్రమంలో, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, రజక బంధువులు, ఉద్యోగ సంఘాలు, కార్మిక, కర్షక సంఘ సభ్యులు, బహుజనులు, రాజకీయ పార్టీల కచ్చితంగా పెబ్బేరు పురజనం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, సి కృష్ణయ్య , నవీన్ కుమార్ , మధు, రజక సోదర బంధువులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ఉద్యోగ సంఘం కోరిన రజక భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించి నిర్మాణం చేపట్టడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను కోరడం జరిగింది. రజక వర్గాన్ని ఎస్సీ జాబితా కలపాలని, దేశంలో 18 రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ఉన్నారని, మిగతా రాష్ట్రాలు కూడా అమలు కావడానికి కృషి చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నాడు. పెబ్బేరు మండలంలో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా విజయవంతం నిర్వహించడం జరిగింది.

### ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సత్యం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో నాయకులు షాహిద్, ఏపీ మల్లయ్య, సదానందం గౌడ్, శ్రీనివాసులు, గోపాల్, నాని యాదవ్, పర్వతాలు, శివ సాగర్ తదితరులు ఉన్నారు.

### తెలంగాణ వీరనారి సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలం మన్ననూర్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో వీర వనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు.మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కోఠీలోని మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది... ప్రజలందరూ కూడా తమ హక్కుల కోసం న్యాయబద్ధంగా నిజమైన పోరాటం చేయాలని కోరారు ల కోసం పోరాడి సాధించుకోవాలని స్ఫూర్తి ని మనము చాకలి ఐలమ్మ నుంచి తీసుకొని పోరాటం చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్ వెంకటయ్య అమ్రాబాద్ మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ ఎండి ముక్రం శ్రీనివాసులు గోపాల్ కుంద మల్లికార్జున్ పంబలి బుచ్చయ్య బెజ్జం మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఐలమ్మ 129 వ, జయంతి వేడుకలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో గురువారం చాకలి ఐలమ్మ 129 వ, జయంతి సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యములో సంఘం నాయకులు, గ్రామస్థులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత,తెలంగాణ ఉద్యమాన్నికి పునాది వేసిన మహిళ . నైజాం సైన్యాన్ని ఎదురించి విముక్తి కోసం ఉద్యమించిన వీరనారి,తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొందయ్యా, నిరంజన్, రామకృష్ణ, రాముడు, మల్లయ్య,సత్యనారాయణ, పురుషోత్తం, లు. గ్రామ మాజీ సర్పంచ్ పాపులు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, శ్రీశైలం,పరుశరామ్, కేశవ్, పరుశరాములు, ముస్తఫా, తిరుపతయ్య, రాంచంధర్ పాల్గొన్నారు.

### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** వీరనారి చాకలి ఐలమ్మ యొక్క 129 వ జయంతిని గురువారం అమరచింత మున్సిపాలిటీ లోని సంతోష్ నగర్ లో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సుతారి శ్రీనివాసులు పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు నాయకులు సుతారి వెంకటేష్, కోరి శ్రీనివాసులు, జన్ను రాములు, కళ్యాణ్, ఐలమ్మ, జయమ్మ, తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం పట్టణ కేంద్రంలలో మదనాపురం రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మార్వో అనంతరం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని, ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తినే తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు, భూమి, భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిది అని అన్నారు. అలాగే కొన్నూరు, తిరుమలయ్య పల్లి లో రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జరిపారు ఈకార్యక్రమం లో ఎంపీడీవో, మండల కాంగ్రెస్ నాయకులు, బి ఆర్ఎస్ నాయకులు వివిధ గ్రామాల రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు

### రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి



**చారకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విసునూరు దొర గుండాల గుండెల్లో దడ పుట్టించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. వారి పోరాటాల స్ఫూర్తితో ఎన్నో గ్రామాల్లో భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిందని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పగడాల శంకర్ , పగడాల జగదీష్ , పగడాల ఆంజనేయులు , పగడాల లెనిన్, వివిధ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ముదిగొండ ఇదమయ్యా, బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, మాదిగ జాగృతి సంఘం నాయకులు పెద్దాపురం రాధాకృష్ణ, సవారి శ్రీను గౌడ్, ఉద్యమ నాయకులు చారకొండ పర్వతాలు, చింతపల్లి యాదయ్య గౌడ్ తదితరులు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ్ ముఖులు భూస్వాములు ఐలమ్మతో పాటు బడుగు బలహీన వర్గాల పై జరుపుతున్న దౌర్జన్యాలు అరాచకాలకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడిందని అన్నారు. బలహీన వర్గానికి చెందిన ఒక మహిళ అయి ఉండి కూడా ఎంతో ధైర్య సాహసాలతో పోరాడిన వీర వనిత అని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య శివరాములు సాయిలు రామచంద్రం అక్కి ఎల్లా గౌడ్ వెంకటేష్ నారాయణ కృష్ణ సుమన్ నిరంజన్ మురళి హనుమంతు రాఘవేందర్ రాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి మారేడు శివ శంకర్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జా శ్రీనివాసులు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకార విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను పోరాడి స్ఫూర్తి ప్రచారాన్ని చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అయితే తెలంగాణ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన వీరనారి. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళలోకాన్ని స్ఫూర్తినిచ్చిన వీర వనిత నిజం నిరంకుశ పాలన నుంచే విముక్తి పొందేందుకు వీరోచిత పోరాటం చేసిన వారు చాలామంది ఉన్నారు వారిలో వీరనారి చాకలి ఐలమ్మ ఒకరు. దున్నేవాడిద భూమి అని సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ఓ నిప్పు రవ్వ వంటిది ఎంతోమందితో స్ఫూర్తి నింపి వారిని చైతన్యం పరుస్తూ అటు రైతులను ఇటు కూలీలను ఏకం చేసి ఉద్యమాలు చేశారని అన్నారు. ఐలమ్మ వయోభారంతో 90 ఏళ్ల వయసులో 1985 సెప్టెంబర్ 10న కన్నుమూసింది ఆమె మరణం తర్వాత మన తెలంగాణలో ప్రతి జిల్లాలో ప్రతి మండలాల్లో ప్రతి గ్రామాల్లో ఆమెన్ విగ్రహాన్ని పెట్టి ఆమె జయంతి వర్ధంతిని ఆమెకు నివాళులు అర్పిస్తారు, కానీ ఆమె ఆశయాలు కూడా కొనసాగించాలని మారేడు శివశంకర్ కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, డి ఆంజనేయులు, బిజ్జా శ్రీనివాసులు, నాగర్ కర్నూల్ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపి చారి, ఏఐటీయూసీ నాయకులు సి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడాల బాల పేరు, నరసింహ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వీరనారి బహుజన బిడ్డ లిచాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకల్ని గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పెత్తందారి వ్యవస్థపై పోరాటం చేసిన చాకలి ఐలమ్మ, ఐలమ్మ గారి జీవిత పోరాటం, ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిదాయకం, దున్నేవాడిదే భూమి అని, భూస్వాములపై పోరాటం చేసి ఎంతో మంది నిరుపేదలకు భూమిని పంచిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు - విస్లావత్ శ్రీనివాస్ నాయక్ ,పోలేపల్లి యాదయ్య, రమేష్ రెడ్డి, శివకుమార్ కావలి,శంకరయ్య, సత్యం, చిన్న శ్రీశైలం, సత్యనారాయణ గౌడ్ ,సాయికుమార్, గణేష్, ఎస్ శివకుమార్, రజక సంఘం మండల అధ్యక్షులు దండు శంకర్, బాలాంజన్,నరేష్,సత్యం,ఆంజనేయులు,నారాయణ, కృష్ణ, మహేష్,రమేష్, వెంకటయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ విలేకరి మృతి



**లింగాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన వివిధ పత్రికలలో పనిచేసిన సీనియర్ విలేకరి రఘుపతి రాథోడ్ (37) గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో చాతిలో నొప్పితో ఇంట్లో కుప్పకూలిపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికి ఆయన మృతి చెందాడు. తన ఇంటి వద్ద మృతిని రఘుపతి రాథోడ్ పార్థివ దేహానికి నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన విలేకరులు, ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. రఘుపతి రాథోడ్ అకాల మరణం తమను తీవ్రంగా కలచి వేసిందని, వారి కుటుంబానికి తీరని లోటు అని పలువురు సంతాపం ప్రకటించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**కోయిలకొండ మేజర్‌న్యూస్:** తెలంగాణ ఉద్యమ కారురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పారుపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించి వీరవనితగా పేరు తెచ్చుకుంది అన్నారు. ఐలమ్మ చేసిన సేవలు మరువలేని అని వారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో మనోహర్. డాక్టర్ రామకృష్ణ. విష్ణువర్ధన్ .వీరన్న. హుస్సేన్. వాడేన్న. నరహరి. బాలరాజ్. తదితరులు పాల్గొన్నారు.

***తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర విశేషమైనది – జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్***

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర విశేషమైనది, ఆమె మహిళా చైతన్యం మరియు శక్తికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి అవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి మరియు మహిళా చైతన్యానికి మార్గం చూపారని కొనియాడారు. ఆమె పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందాని అన్నారు. తెలంగాణ సమాజంలో విశేషంగా నిలిచిందని, తన ధైర్యంతో మహిళకు మార్గదర్శకంగా నిలిచారాని, ఆమె చూపిన ధైర్యసాహసాలను ప్రస్తావిస్తూ, తెలంగాణలో మహిళా చైతన్యాన్ని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పునరుద్ధరిచడం లో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి ఆమె చూపిన మార్గం యువత,మహిళలు ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకొని తమ జీవితాల్లో ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. వీర భద్రప్ప, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ ,ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ, అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం మరియు ఇటిక్యాల మండలాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను 10వ బెటాలియన్ లో ఘనంగా నిర్వహించారు. మరియు మండల తాసిల్దార్ ఆఫీస్ లలో జయంతి వేడుకలను జరుపుకున్నారు బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చినవీర నారి చాకలి ఐలమ్మ అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ చౌహన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజు వెంకటేశ్వర్లు రాజారావు గోపాల్ ఆర్పీ సింగ్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ఆదిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దొరలను గడీల నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. గురువారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో రజక సంఘ నాయకులు మరియు వివిధ కుల సంఘ నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ ,భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో అగ్రగణ్యులు చాకలి ఐలమ్మ అని తెలియజేస్తూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శివన్న, పట్టణ అధ్యక్షుడు రాజు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డికె నాయి, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు యాదేశ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సభ్యులు యాదయ్య,కేశవులు, చంద్రయ్య, గోపాల్, నర్సింహులు, చంద్రయ్య,కె.యాదయ్య, బీసీ సమాజ్ సభ్యుడు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** తెలంగాణ ఉద్యమ కారురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని మండల రజక సంఘం నాయకులు వెంకటన్న కృష్ణయ్య రమేష్ అశోక్ వెంకటేష్ పూణే బాలరాజ్ రఘు చంద్రశేఖర్ ప్రశాంత్ అన్నారు గురువారము చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించి వీరవనితగా పేరు తెచ్చుకుంది అన్నారు. ఐలమ్మ చేసిన సేవలు మరువలేని అని వారు కొని యాడారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తినే తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందని వారు పేర్కొన్నారు భూమి భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటమే దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పూర్తి గా నిలిచి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములను పంచిపెట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ జాకీర్ జహంగీర్ మండల కాంగ్రెస్ నాయకులు గంజి బాలరాజ్ శ్రీనివాస్ గౌడ్ ప్రతాప్ డి వెంకటన్న గౌస్ రహమత్ సంజీవ కళ్యాణ్ అగస్టిన్ బాబు రజక సంఘం నాయకులు నాగరాజు నరసింహ శివ లింగేష్ నరేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

























**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి రిజిస్ట్రార్ మరియు అధికారులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ,భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసము చాకలి ఐలమ్మ పోరాడారని, సాయుధ రైతాంగ పోరాటం చేశారని, నిజాం నవాబుకు ఆయన తొత్తులైన భూస్వాములకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ఇల్లునే కార్యాలయంగా మార్చిందని, ప్రజా పోరాటాలకు స్ఫూర్తి గా నిలిచిన గొప్ప యోధురాలని అన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే ప్రవీణ,ప్రిన్సిపాల్ డాక్టర్ నూర్జహాన్, డాక్టర్ బషీర్ అహ్మద్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ విజయలక్ష్మి,వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ సంధ్యారాణి, ఏ ఆర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ గౌస్, డాక్టర్ రవీందర్ రెడ్డి,నాన్ టీచింగ్ సంఘం నాయకులు రామ్మోహన్,సూర్య,భరత్, యూసుఫ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ పోరాట స్ఫూర్తి ని చాటిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం గౌరవ అధ్యక్షుడు చాకలి ఎల్లప్ప అన్నారు.గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని శివాజీ చౌరస్తాలో రజక సంఘము ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటాన్ని ప్రపంచానికి చాటిన ధీరవనిత అని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం కోఠి మహిళ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దస్తయ్య, నారాయణ, దశరథ్, శేఖర్, శంకర్, బస్వరాజ్, రఘు, ఈశ్వరయ్య తదితరులున్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుద పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ గారి చిత్ర పటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం, చట్టం పరిధిలో, కోర్టుల్లో న్యాయం కోసం కొట్లాడిన గొప్ప ప్రజాస్వామికవాది అని తెలంగాణ స్వాతంత్రోద్యమంలో మరియు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు .తెలంగాణ స్వాతంత్రోద్యమ సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్ఎస్ఐ శివశంకర్, డిసిపిఓ డిసిఆర్బి సిబంది, ఆర్ముడు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి వింపిన వీరవనిత చాకలి ఐలమ్మ 1 29వ జయంతి నారాయణపేట జిల్లా రజక సంఘం చాకలి వా బయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, భరత్ ,మధుసూదన్ రెడ్డి, బాలు ,వాబయ్య, బాలప్ప, కృష్ణయ్య , బాలు,రమేష్ ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ మరియు రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో గురువారం నాడు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలోని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రజక సంఘం నాయకులు మహిళలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వీరనారి చాకలి ఐలమ్మను స్మరించుకొని మాట్లాడుతూ నిజాం పాలనకు భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు.భూమి కోసము భుక్తి కోసము ఎన్నో పోరాటాలు చేసిందని నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఎల్.శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ లక్ష్మన్న,నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ జగన్నాథం,లంకాల్ విజయ్, ఎం.బొజ్జన్న ఇతర ప్రముఖులు రజక సంఘం ముఖ్య నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, ఆయా శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆమె చేసిన పోరాటాన్ని కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎస్పీ డి జానకి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్రా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని,చాకలి ఐలమ్మ తెలంగాణా ప్రాంతంలో జాతిపరమైన విముక్తి పోరాటంలో ప్రముఖంగా నిలిచిన మహిళా నాయకురాలని, తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో, జమీందారీ వ్యవస్థ మరియు నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి, సామాజిక న్యాయం కోసం ప్రతీకగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసిఆర్బి డిఎస్పి రమణా రెడ్డి, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, వర్టికల్ సుదర్శన్, ఇన్స్పెక్టర్ శివ కుమార్, కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని గురువారం నాడు సాకలి కులస్తులు కులవృత్తులు చేసుకునేవారు వారి యొక్క తెలంగాణ ఉద్యమకారాలు సాఖలి ఐలమ్మ జయంతి వేడుకల్లో భాగంగా స్థానిక పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా తీసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల సాఖలి కులస్తులు కుల వృత్తుల వారు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
27 సెప్టెంబరు 2024

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సుజాత ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు అలింకో సంస్థ కలిసి ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నాయి తెలిపారు. ఈ శిబిరం రైతువేదిక గట్టు, 28-09-2024 తేదీన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు కొన్ని ముఖ్యమైన పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని, మొదటగా వారు కనీసం 40% వైకల్యం ఉన్నట్టు నిరూపించు సదరం సర్టిఫికేట్, ఆదాయ సర్టిఫికేట్ లేదా తెల్ల రేషన్ కార్డ్ (లబ్దిదారునికి లేదా వారి సంరక్షకులకు నెలకు రూ.22,500/- లేదా అంతకంటే తక్కువ ఆదాయం ఉన్నట్టు నిరూపించాలి) తీసుకురావాలని అన్నారు. అలాగే, ఆధార్ కార్డు కాపీ, యుడిఐడి (ప్రత్యేక వికలాంగ గుర్తింపు) కార్డు మరియు దరఖాస్తుదారుని వయస్సు 16 సంవత్సరాలు కంటే తక్కువ ఉండరాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి తెలిపారు. లబ్ధిదారుని వైకల్యం కనబడే విధంగా ఉండే రెండు ఫోటోలు కూడా అవసరం. యుడిఐడి కార్డు లభ్యం కాకపోతే, దరఖాస్తుదారులు తమ దగ్గర ఉన్న సేవా కేంద్రంలో నమోదు చేసుకొని అందులో ఇచ్చిన కాపీని తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే దివ్యాంగులు, తమ ధ్రువపత్రములతో పాటు పైన పేర్కొన్న తేదీలో, శిబిరం నిర్వహించే ప్రదేశంలో ఉదయం 9:00 గంటలకు హాజరు కావాలని అన్నారు. ముఖ్యంగా గత 3 సంవత్సరాలలో కార్యాలయం ద్వారా ఎలాంటి సహాయ ఉపకరణాలు పొందాని వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వనిత చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చుంపేట. మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ గడీల పాలనపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారనిస్మరించుకున్నారు. ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ప్రజలందరూ కూడా తమ హక్కుల కోసం న్యాయబద్ధంగా నిజమైన పోరాటం చేయాలని కోరారు. తమ హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని స్ఫూర్తి ని మనము చాకలి ఐలమ్మ నుంచి తీసుకొని పోరాటం చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గార్లపాటి సుదర్శన్ , గోపాల్ రెడ్డి , రఘురాం అంతటి మల్లేష్ , వెంకట్ రెడ్డి , రామనాథం , కౌన్సిలర్ లు , ఐలమ్మ అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 28న మెగాజాబ్ మేళా

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ఎచ్‌సిఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న టెక్బీ కార్యక్రమం కోసం 2022-2023 మరియు 2024 విద్యా సంవత్సరంలో బైపిసి,సీఈసీ, ఎచ్ ఈ సి మరియు ఒకేషనల్ లో పూర్తి చెసినా మార్క్స్ మొత్తం 75 శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు సెప్టెంబర్ 28 వ తేదీన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మహబూబ్ నగర్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కౌసర్ జహాన్ గురువారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్ మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్ తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 8317638406 లో సంప్రదించాలని సూచించారు.

## వర్షాలకు కూలిన ఇల్లును పరిశీలించిన అధికారులు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బ్యాగరి అంజమ్మ వేడుకోలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల రాజాపూర్ మండ లంలోని కుచ్చరకల్ గ్రామ 3వ వార్డుకు చెందిన బ్యాగరి అంజమ్మ ఇల్లు కూలిపోయింది. దీంతో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం మండల ఆర్ఐ మంజుల, గ్రామపంచాయతీ కార్యదర్శి మంగమ్మ కూలిపోయిన ఇల్లును పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఇల్లు కూలి చాలా నష్టపోయానని.. ప్రభుత్వ పరంగా ఆదుకుని సహాయం అందించాలని బ్యాగరి అంజమ్మ అధికారులను వేడుకుంది. కూలిన ఇల్లును పరిశీలించిన వారిలో.. నాయకులు నాగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, కుమ్మరి వెంకటయ్య, మోటె సత్తయ్య, బోయ శ్రీనివాస్, చీమల శివకుమార్, అనుపూరి రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ వీర గాధలను ప్రతి ఇంట్లో వినిపించాలి : ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** చాకలి ఐలమ్మ వీర గాధలు, సాహసోపేత చర్యలను తెలంగాణలోని ప్రతి ఇంట్లో వినిపించే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి తెలంగాణ తెగువను, పోరాట పటిమను పరిచయం చేసిన చాకలి ఐలమ్మ వీరనారి అని అన్నారు. చాకలి ఐలమ్మ చూపిన బాటలో నడు స్తూ తెలంగాణ మహిళలను శక్తి మంతులుగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, మహిళల గౌరవాన్ని పెంచేందుకు మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చారిత్రక నిర్ణయమని తెలిపారు . అంతేకాక చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యురాలికి మహిళా కమిషన్ సభ్యురాలుగా చేసేందుకు చర్యలు తీసుకోవడం ఐలమ్మ కుటుంబాన్ని గౌరవించిన ఘనత తమ ప్రభుత్వానిదని అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను,చరిత్ర ను భావి తరాలకు అందించేందుకు పాఠ్య పుస్తకాలలో పొందుపరిచి అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని ఇందిర, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్, ఖాజా పాషా, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్, పాల్గొన్నారు పలు కాలనీల్లో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన భగీరథ కాలనీ (ఢిల్లీ ఒలింపియాడ్ పాఠశాల), శివశక్తి నగర్ కాలనీ ల్లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. గత రెండు రోజులుగా పెద్ద చెరువు (మినీ ట్యాంక్ బండ్) నుంచి మరియు రామయ్య బౌలి నుంచి వచ్చే వరదనీటిని ఆయన పరిశీలించారు. ప్రజలతో మాట్లాడారు, వరద నీటి వలన వచ్చే వ్యాధుల నుంచి అన్ని రకాలుగా జాగ్రత్త గా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే పాటు అధికారులు, నాయకులు ఉన్నారు.

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి

**- గత మూడు నెలల నుండి కార్యాలయానికి రాకుండా ఇంటివద్ద సంతకాలు చేస్తున్న ఈఎస్..**

**- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే చర్యలు తీసుకోవాలి - బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా కలెక్టర్ గ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ ఆదర్శ సురభి నీ ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాచాల మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గత మూడు నెలల నుంచి కార్యాలయానికి రాకుండా, విధులకు హాజరుకాకుండా ఇంటి వద్దకే హాజరు రిజిస్టర్ మరియు ఫైల్స్ తెప్పించుకొని సంతకాలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జీతం తీసుకుంటున్నాడని అన్నారు. జిల్లాఎక్సైజ్‌కార్యాలయం కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఉందని, ఏ అధికారి వస్తున్నాడో... ఏ అధికారి రావడం లేదో చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్ ఉందన్నారు.కల్లు లైసెన్స్ దారులను మరియు వైన్ షాప్ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఉద్యోగులను సైతం వేధిస్తున్నట్లు ప్రభువినయ్ ఆరోపణలు ఉన్నాయన్నారు. సూపరింటెండెంట్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిని నియమించాలని కోరారు.జిల్లా ఎక్సైజ్ అధికారుల తీరుపై మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ఎక్సైజ్ కమిషనర్ కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్ , గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో అవసరం -ఎంపిడిఓ కె సాయిలక్ష్మి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో సహకరిస్తాయని మండల ఎంపీడీవో సాయి లక్ష్మి అన్నారు గురువారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ కృతన్ పల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో అండర్ 14 అండర్ 17 బాల బాలికల టీములు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూవిద్యార్థులకు ఆటలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక భావోద్వేగా స్థిరత్వానికి దోహదపడతాయని మంచి క్రీడా కారులుగా జిల్లా రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చుకోవాలన్నారు. మండల స్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ నారాయణపేట జిల్లా సెక్రెటరీ నర్సింలు అన్నారు .దేశ భవిష్యత్తు యువత చేతుల్లో వుందని అలాంటి యువత చెడు వ్యసనాలకు పోకుండా ఆటలను మంచి వ్యాపకంగా చేసుకోవాలని మండల ఎంఈఓ కృష్ణారెడ్డిక్యా తనపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వమరియు గురుకుల పాఠశాలలవిద్యార్టిని విద్యార్థులు.తదితరులు పాల్గొన్నారు

## నీటిసమస్య తీర్చాలని మున్సిపాల్టీ ముందు బీజేపీ కౌన్సిలర్ల ధర్నా



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గత వారం రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో 48 గంటలు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని సమాచారం ఇచ్చిన వారం రోజులైనా కూడా ఆ సమస్యను పరిష్కరించకుండా కౌన్సిలర్లకు కానీ ప్రజలకు కానీ మీడియా ద్వారా కానీ నీటి విషయంపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వ్యవహరించడం సిగ్గుచేటు అని అసహనం వ్యక్తం చేశారు. దాదాపు మూడు నియోజకవర్గాలు 450 గ్రామ పంచాయతీలకు నీటి సరఫ రా నిలిచిపోయిన ఈ పాలకవర్గం యుద్ధ ప్రాతిపది కదా పని చేపట్టకుండా ఇంకా ఎప్పుడు నీళ్లు వస్తాయో సరైన సమాచారం ఇవ్వకుండా వ్యవహరించడం చాలా బాధాకరం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో నీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏమీ లేకపోవడం జనాలు నీటి కోసం అల్లాడుతున్న కూడా అధికారులు నిమ్మకు నీరెత్తకుండా ఉండడం హర్షనీయం కాదని చెప్పి బిజెపి కౌన్సిలర్లు తెలియజేశారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**